Let the mind manage the body
Que l'esprit gère le corps

**TELUGU**
**(Subject code No. P180)**

Index Number: ......................................................

# MAURITIUS EXAMINATIONS SYNDICATE

## Primary School Achievement Certificate Assessment 2023

**Time: 1 hour 45 minutes** **Total Marks: 100**

**INSTRUCTIONS TO CANDIDATES**

1. Check that this assessment booklet contains **9** questions printed on **16** pages.
2. Write your Index Number on the assessment booklet in the space provided above.
3. You should not use red, green or black ink in answering questions.
4. Write all your answers clearly in the assessment booklet.
5. Attempt **all** questions.

| Question | Marking | | | Revision | | | Control | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Marks | | Sig | Marks | | Sig | Marks | | Sig |
| 1A | | | | | | | | | |
| 1B | | | | | | | | | |
| 2A | | | | | | | | | |
| 2B | | | | | | | | | |
| 3 | | | | | | | | | |
| 4A | | | | | | | | | |
| 4B | | | | | | | | | |
| 5A | | | | | | | | | |
| 5B | | | | | | | | | |
| 6 | | | | | | | | | |
| 7A | | | | | | | | | |
| 7B | | | | | | | | | |
| 8 | | | | | | | | | |
| 9 | | | | | | | | | |
| **Total** | | | | | | | | | |
| **Sig (HoG)** | | | | | | | | | |

© Mauritius Examinations Syndicate

Marks

**Question 1A (5 marks)**

**ఈ కింది బొమ్మల పేర్లు రాయండి.**



సీసా

______________________



______________________



______________________



______________________



______________________



______________________

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 1B (5 marks)**

**కింది ప్రతి వాక్యాన్ని సరియైన బొమ్మతో జతపరచండి. మీ కోసం ఒకటి చేయబడింది.**

తపాల మనిషి రవికి ఒక ఉత్తరం ఇస్తున్నాడు.



పోలీసువాడు దొంగను పట్టుకున్నాడు.



మాకు సముద్రతీరానికి వెళ్లటం అంటే చాలా ఇష్టం.



విమానం ఆకాశంలో ఎగురుతున్నది.



పిల్లి హాయిగా ఆడుతున్నది.



మా అన్న రోజూ బడికి వెళ్తాడు.



| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

**Question 2A (10 marks)**

**ఈ కింది ప్రతి వాక్యం పూరించటానికి సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

**ఉదా:** మా గ్రామంలో ఉన్న నది చాలా ....................... ఉంది.

అ. లోతు ఆ. లోతైన

ఇ. లోతైనది (ఈ.) లోతుగా

---

౧. ఇప్పుడు అమ్మ బట్టలు ................. .

అ. ఉతుకు ఆ. ఉతుకుతుంది

ఇ. ఉతుకుతున్నది ఈ. ఉతికింది

౨. ఆ పిల్లి........................ చూసి అతనికి జాలి కలిగింది.

అ. లో ఆ. ని

ఇ. వల్ల ఈ. కి

౩. మన జెండాలో ....................... రంగులు ఉన్నాయి?

అ. ఎంత ఆ. ఏది

ఇ. ఎవరు ఈ. ఎన్ని

౪. ....................... నలుగురు కొడుకులు ఉన్నారు.

అ. ఆయన ఆ. ఆయనకు

ఇ. ఆయనను ఈ. ఆయనది

Marks

౫. ఆయన ఆ కర్రను ........................ విరగగొట్టాడు.

అ. సులభమైన ఆ. సులభం

ఇ. సులభంగా ఈ. సులభమైనది

౬. రమకు ఈత రాదు. ........................ ఆమె నీళ్లలోకి వెళ్లదు.

అ. కాబట్టి ఆ. లేదా

ఇ. లేకుండా ఈ. అంత

౭. గత వారం తాతగారు ........................ బాగా తిట్టారు.

అ. నాకు ఆ. నేను

ఇ. నా ఈ. నన్ను

౮. పూర్వం ఆ గ్రామంలో ఒక పెద్ద అంగడి ........................ .

అ. ఉంటుంది ఆ. ఉంటున్నది

ఇ. ఉండేది ఈ. ఉంది

౯. ఈ ఇల్లు తాపీవాడి........................ కట్టబడింది.

అ. చేత ఆ. నించి

ఇ. కంటె ఈ. లోపల

౧౦. పనిమనిషి పని పూర్తి ........................ వెళ్లిపోయాడు.

అ. చేసిన ఆ. చేసి

ఇ. చేసే ఈ. చేస్తున్న

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 2B (5 marks)**

**ఈ కింది ప్రతి వాక్యం పూరించటానికి సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

౧. నాకు .................... వేస్తున్నది. నాకు నీళ్లు ఇస్తారా?

అ. ఆకలి ఆ. దాహం

ఇ. కోపం ఈ. ఆనందం

౨. సీమకు తన పుస్తకం కనిపించటంలేదు. ఆమె దానికోసం ............................ .

అ. రాస్తున్నది ఆ. కొంటున్నది

ఇ. వెతుకుతున్నది ఈ. కడుగుతున్నది

౩. ఈ రోజు .................... ఎక్కువ. నాకు కొంచెం వేడి టీ కావాలి.

అ. చలి ఆ. చీకటి

ఇ. ఎండ ఈ. అందం

౪. ఈ రోజు ....................లో పాఠాలు ఉండవు. పిల్లలందరూ ఇంట్లోనే ఉంటారు.

అ. అంగడి ఆ. బడి

ఇ. బెంకు ఈ. బజారు

౫. మా నాన్నగారి .................... బాగాలేదు. ఆయన బస్సులో పనికి వెళ్తారు.

అ. విమానం ఆ. కారు

ఇ. పడవ ఈ. రైలు

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

## Question 3 (10 marks)

**కింది పోస్టరు చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**వాలెతా ప్రభుత్వపు బడి**

**జల దినోత్సవం**

జల దినోత్సవం సందర్భంగా వాలెతా ప్రభుత్వపు బడి కొన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నది.

**తేదీ**: ౨౦౨౩వ మార్చి ౨౨ తేదీన

**సమయం**: పొద్దున ౦౯:౦౦ గంటలనించి ౧౨:౦౦ గంటల వరకు

ఆరో తరగతి పిల్లలు ఈ కింది కార్యక్రమాలలో పాల్గొనగలరు.

- బడి పక్క ఉన్న నదిని శుభ్రం చేయటం
- "నీళ్లు" గురించి వ్యాస రచన పోటీ

నీళ్లు మనకు చాలా అవసరం. ఎందుకంటే మనం

- తాగటానికి,
- మొక్కలకు నీళ్లు పోయటానికి నీళ్లు ఉపయోగిస్తాం.

పై కార్యక్రమాలలో పాల్గొనటానికి మార్చి ౨౦ తేదీ వరకు మీ ముఖ్య ఉపాధ్యాయురాలు - శ్రీమతి రాజమ్మకు మీ పేరు ఇవ్వండి. మీరు మీ అమ్మానాన్నల అనుమతి తీసుకోవాలి.

ఫోను నంబరు: ౪౨౯౭౫౩౪



Marks

౧. ఏ బడి ఈ పోస్టరు తయారు చేసింది? [1]

..........................................................................................................

౨. ఆ బడి ఈ పోస్టరును ఏ సందర్భంలో తయారు చేసింది? [1]

..........................................................................................................

౩. కార్యక్రమాలు ఏ తేదీన జరుగుతాయి? [1]

..........................................................................................................

౪. ఈ కార్యక్రమాలలో ఏ తరగతి పిల్లలు పాల్గొనగలరు? [1]

..........................................................................................................

౫. పిల్లలు ఏయే కార్యక్రమాలలో పాల్గొనగలరు? రెండు జవాబులు రాయండి. [2]

(i) ..........................................................................................................

(ii) ..........................................................................................................

౬. నీళ్లు మనకు ఎందుకు అవసరం? ఒక జవాబు రాయండి. [1]

..........................................................................................................

౭. ముఖ్య ఉపాధ్యాయురాలి పేరేమిటి? [1]

..........................................................................................................

౮. కార్యక్రమాలలో పాల్గొనటానికి మీరు ఎవరి అనుమతి తీసుకోవాలి? [1]

..........................................................................................................

౯. ఈ బడి ఫోను నంబరు ఏమిటి? [1]

..........................................................................................................

| M |
| --- |
| R |
| HG |
| QC |
| CE |

**Question 4**

**కింది కథ శ్రద్ధగా చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

కోమల ఇంకా తేజా ఇద్దరూ మంచి మిత్రులు. వాళ్లు తరగతిగదిలో కలసి కూర్చొంటారు. ప్రతి సాయంత్రం ఇద్దరూ కలసి ఇంటికి తిరిగి వెళ్తారు. కోమల మంచి అమ్మాయి. అందుకే ఆమె మిత్రులకు కోమల అంటే చాలా ఇష్టం.

ఒక రోజు కోమల మెల్లగా నడుస్తూ తరగతిగదిలోకి వచ్చింది. ఆమె నవ్వటంలేదు. "ఎవరైనా నిన్ను తిట్టారా?" అని అడిగాడు తేజా. కోమల జవాబు ఇవ్వలేదు. ఆమె కూర్చొన్నది. ఆమె పై కూడా చూడలేదు.

కొంత సమయం తరువాత పంతులమ్మ కోమలను పిలిచింది. ఈ సారి కూడా కోమల జవాబు ఇవ్వలేదు. కాబట్టి పంతులమ్మ ఆమెను మళ్లీ పిలిచింది – ఈ సారి కొంచెం గట్టిగా. కోమల చేయి ఎత్తుకుంది.

"నీవు ఎందుకు మాట్లాడటంలేదు?" అని పంతులమ్మ ఆమెను అడిగింది. కోమల ఏమీ చెప్పలేదు. ఆమెకు జ్వరం వచ్చిందని పంతులమ్మ అనుకుంది.

"నీ ఒంట్లో బాగాలేదా?" అని పంతులమ్మ కోమలను ప్రశ్నించింది. "డాక్టరు దగ్గరికి వెళ్తావా?" అని ఆవిడ ఆమెను మళ్లీ అడిగింది. కోమల దానికి లేదు అని తల ఊపింది*.

"కోమలా, ఏమైంది నీకు?" అని తేజా అడిగాడు. ఇతర మిత్రులు కూడా కోమలను ప్రశ్నలు అడగటం మొదలుపెట్టారు.

"మీ తమ్ముడు బాగున్నాడా?" అని అడిగింది అంజలీ.

"నీ కుక్కపిల్ల బాగుందా?" అని అడిగింది సుజాత.

"మీ బామ్మ బాగుందా?" అని అడిగాడు ప్రవీణ్.

కోమల ప్రతి ప్రశ్నకు అవును అని తల ఊపింది. కాని ఈ సారి కూడా ఆమె తల ఎత్తుకోలేదు.

హఠాత్తుగా తేజాకు ఒక ఆలోచన వచ్చింది. కోమల ముఖంలో చిరునవ్వు తెప్పించాలి అని అతను తలపెట్టాడు. కాబట్టి అతను తన సంచిలో ఉన్న ఒక వస్తువును తీసి కోమల మీద పారవేశాడు. అది ఒక పెద్ద ఎలుక బొమ్మ! మొదట్లో కోమలకు భయం వేసింది. కాని అది కేవలం ఒక బొమ్మ అని చూసినప్పుడు ఆమె నవ్వటం మొదలుపెట్టింది.

రోజంతా ఆమె ఎందుకు మాట్లాడలేదని తేజా ఇంకా మిగిలిన మిత్రులకు అప్పుడు తెలిసింది. ఆమె నోటిలో పై వరుసలో నాలుగు పళ్లు లేవు!

**తల ఊపు * - to move the head**

**Question 4A (5 marks)**

**సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

౧. ప్రతి రోజు కోమల ..........................తో ఇంటికి తిరిగి వెళ్తుంది.

అ. అంజలీ ఆ. సుజాత

ఇ. తేజా ఈ. ప్రవీణ్

౨. అందరికి కోమల అంటే చాలా ఇష్టం. ఎందుకంటే ....................................... .

అ. ఆమెకు ఒక కుక్కపిల్ల ఉంది ఆ. ఆమె మంచి అమ్మాయి

ఇ. ఆమె మెల్లగా నడిచింది ఈ. ఆమె ఏమీ చెప్పలేదు

౩. కోమల జవాబు ఇవ్వలేదు. అప్పుడు పంతులమ్మ ....................................... .

అ. ఆమెను తిట్టింది ఆ. డాక్టరును పిలిచింది

ఇ. ఆమెను గట్టిగా పిలిచింది ఈ. నవ్వటం మొదలుపెట్టింది

Marks

౪. రెండో సారి పంతులమ్మ కోమలను పిలిచినప్పుడు కోమల ................................ .

అ. తన చేయి ఎత్తుకుంది    ఆ. కింద చూసింది

ఇ. తేజాను చూసి నవ్వింది    ఈ. ఇంటికి వెళ్లింది

౫. కోమల తల ఎత్తుకోలేదు. ఎందుకంటే ...................................... .

అ. ఆమెకు జ్వరం వచ్చింది

ఆ. ఆమె కోపంగా ఉంది

ఇ. ఆమెకు ఎవ్వరితో మాట్లాడాలని అనిపించలేదు

ఈ. ఆమె నవ్వుతున్నది

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

**Question 4B (10 marks)**

**ఈ కింది ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి.**

౧. కోమల ఎవరితో కలసి కూర్చొంటుంది? [1]

..........................................................................................................

..........................................................................................................

౨. కోమల ఏమీ చెప్పలేదు. అప్పుడు పంతులమ్మ ఏమి అనుకుంది? [1]

..........................................................................................................

..........................................................................................................

Marks

౩. ఎవరెవరు కోమలను ఈ ప్రశ్నలు అడిగారు?

(అ) ఆమె తమ్ముడి గురించి - ........................................................................ [1]

(ఆ) కుక్కపిల్ల గురించి - ........................................................................ [1]

(ఇ) ఆమె బొమ్మ గురించి - ........................................................................ [1]

౪. కోమల ముఖంలో చిరునవ్వు తెప్పించటానికి తేజా ఏం చేశాడు? [1]

..............................................................................................................

..............................................................................................................

౫. కోమల రోజంతా ఎందుకు మాట్లాడలేదు? [1]

..............................................................................................................

..............................................................................................................

౬. **కథలో జరిగినట్టు కింది వాక్యాలను క్రమంలో పెట్టండి.** [3]

- కోమల నవ్వటం మొదలుపెట్టింది. ☐
- తేజా తన సంచిలో ఉన్న ఒక బొమ్మను తీశాడు. ☐
- కోమల తరగతిగదిలోకి వచ్చింది. **1**
- పంతులమ్మ కోమలను పిలిచింది. ☐

| M |
|---|
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 5A (4 marks)**

**కింది పదాలను క్రమంలో పెట్టి సరియైన వాక్యం రాయండి.**

౧. నాకోసం – తెచ్చావు – పుస్తకాలు – మొన్న – నీవు

..........................................................................................................

..........................................................................................................

M | R | HG | QC | CE

౨. కథలు – చెప్తారు – మాకు – రోజు – తాతగారు

..........................................................................................................

..........................................................................................................

**Question 5B (6 marks)**

**కింది వాక్యాలను పూరించండి.**

౧. బడి గంట కొట్టగానే ..........................................................................

..........................................................................................................

౨. దారిలో నడుస్తూ ఉండగా ..................................................................

..........................................................................................................

౩. అతను అన్నం తినిన తర్వాత .............................................................

..........................................................................................................

M | R | HG | QC | CE

Marks

**Question 6 (10 marks)**

**ఈ కింది కథలోని ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. ప్రతి పదం ఒకే సారి ఉపయోగించాలి.**

| | | | | |
|---|---|---|---|---|
| చెట్టు | గాలి | చూడకు | పడిపోతుంది | భయం |
| ఒంటరిగా | చిన్నది | నేను | దూకింది | అని |

ఒక రోజు ఒక పిట్ట దాని నాన్నతో ఇలా అంది. "నేను ఎగిరిపోను. నాకు చాలా ................................ వేస్తున్నది". అది విని ఆ పిట్ట నాన్న దానికి, "భయపడకు! ఎగిరిపోవటానికి ప్రయత్నించు!" ................................ చెప్పింది. ఆ గూడు* చాలా ................................. . త్వరలోనే అవి కలసి ఉండటానికి గూటిలో స్థలం ఉండదు.



* గూడు - nest

ఆ పిట్ట .................................పై నించి కింద చూసింది. "ఈ చెట్టు చాలా ఎత్తుగా ఉంది. ఇలా ................................ ఎన్నడూ ఎగురలేకపోతాను" అని అది అనుకుంది.

ఆ సమయంలో ................................ కూడా తీవ్రంగా వీస్తున్నది. పిట్ట ................................ అని భయపడింది.

కొంత సమయం తర్వాత - "నీవు కింద .................................! ధైర్యంగా ఉండు!" అని దాని అమ్మ దానికి చెప్పింది. ఆ పిట్ట అమ్మానాన్నలు ................................. ఎగిరిపోమని దాన్ని ప్రోత్సహించాయి. అప్పుడు ఆ పిట్ట గూటినించి ................................. . చివరికి అది ఎగరటం నేర్చుకుంది.

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 7A (5 marks)**

**కింద గీతలున్న పదాలను సరియైన రూపంలో రాయండి.**

౧. నేను గదిలో చాలా బొమ్మలు ఉన్నాయి. ....................................

౨. రేవతి కూర వండే తర్వాత అంగడికి వెళ్లింది. ....................................

౩. అతను అందరికన్నా మంచిది. ....................................

౪. సుజాత తెచ్చి సంచి కొత్తగా ఉంది. ....................................

౫. సింహాన్ని చూసి అది భయపడి పారిపోయాయి. ....................................

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

**Question 7B (5 marks)**

**ప్రతి వాక్యం చివర ఇచ్చిన పదాన్ని సరియైన రూపంలో రాయండి.**

౧. బడి సెలవులలో మేం సముద్ర....................................కి వెళ్లాం. (తీరం)

౨. .................................... అడవిలో చాలా జంతువులు ఉంటాయి. (విశాలం)

౩. వచ్చే నెల వాళ్లు కొత్త పాటలు .................................... . (రాయు)

౪. ముఖ్య అతిథి తమ సందేశం .................................... వినిపించారు. (చదువు)

౫. ఆ పళ్లెంలో చాలా .................................... ఉన్నాయి. (పండు)

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |

Marks

**Question 8 (10 marks)**

**ప్రతి బొమ్మకు ఇచ్చిన పదాలతో <u>ఒక వాక్యం రాసి ఒక చిన్న కథ</u> రాయండి.**



ఒక రోజు – సముద్రతీరం

..........................................................................................

..........................................................................................



చేరినప్పుడు – భోజనం

..........................................................................................

..........................................................................................



హఠాత్తుగా – వాన

..........................................................................................

..........................................................................................



వేగంగా – సామానులు

..........................................................................................

..........................................................................................



చివరికి – ఇంటికి

..........................................................................................

..........................................................................................

| |
|---|
| M |
| R |
| HG |
| QC |
| CE |



Please turn over this page

Marks

**Question 9 (10 marks)**

**ఈ కింది పదాల సమూహాన్ని ఉపయోగించి 100 పదాలలో ఒక వ్యాసం రాయండి.**

- మీరు మీ కుటుంబంతో బజారుకు వెళ్లారు.
- కూరగాయలు కొను
- హఠాత్తుగా ఒక మనిషి మీ సహాయం అడిగాడు.
- మీరు ఇంకా మీ కుటుంబం ఏం చేశారు?
- చివరికి ఏం జరిగింది?

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

Marks

M

R

HG

QC

CE

**BLANK PAGE**